# ముఖ్యమంత్రి కార్యాలయము

## తెలంగాణ ప్రభుత్వం

పత్రికా ప్రకటన-1                                    తేది.20.9.2014

మంత్రాలయ రాఘవేంద్రస్వామి మఠం పీఠాధిపతి సుబుదేంద్ర తీర్థ శ్రీపాదులు శనివారం సిఎం క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావును ఆశీర్వదించారు. తెలంగాణ రాష్ట్రం బాగుండాలని, ప్రజలు సుఖ శాంతులతో జీవించాలని, కేసిఆర్ నాయకత్వంలో రాష్ట్రం మరింత ముందడుగు వేయాలని దీవించారు. పలువురు ప్రముఖులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో సుబదేంద్ర స్వామి సందేశం ఇచ్చారు. శాస్త్రాల ప్రకారం ప్రభువుకు సంపద అంటే జనం ఆదరించడం, జనం మద్దతు పలకడం, జనం అభిమానించడమే అన్నారు. అలాంటి ఘనత కేసిఆర్ సాధించారన్నారు. వీర గడ్డ అయిన తెలంగాణలో కేసిఆర్ విశేష కృషితో, అహర్నిశలు శ్రమించి తెలంగాణ రాష్ట్రం సాధించి చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయారన్నారు. హిందు సంస్కృతి, సాంప్రదాయాల పట్ల అభిమానం పెంచుకున్న కేసిఆర్‌లో దైవ భక్తి కూడా మెండుగా వుందని స్వామి అభిప్రాయపడ్డారు. భగవంతుడి దయ, కేసిఆర్ కృషితో తెలంగాణ రాష్ట్రం ఎనలేని విధంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు.

తెలంగాణలోని యాదగిరిగుట్ట, బాసర,బద్రాచలం, కాళేశ్వరం లాంటి పుణ్యక్షేత్రాలలో రాఘవేంద్ర స్వామి మఠాలు స్థాపించాలనుకుంటున్నట్లు చెప్పారు. గద్వాలలోని చెన్నకేశవ స్వామి దేవాలయంలొ రాముల వారి విగ్రహం ప్రతిష్ఠించాలని భావిస్తున్నట్లు చెప్పారు. రాఘవేంద్ర స్వామి మఠం కార్యక్రమాలన్నింటికి సంపూర్ణ సహకారం అందిస్తామని కేసిఆర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు కెవి.రమణాచారి, మంత్రి పోచారం శ్రీనివాసరెడ్డి, డిప్యూటి స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి, ఎంపిలు కల్వకుంట్ల కవిత, బూర నర్సయ్యగౌడ్, ఎమ్మెల్యేలు గొంగేడి సునిత, కిషోర్, బాజిరెడ్డి గోవర్ధన్, నమస్తే తెలంగాణ యండి డి.దామోదర్ రావు, మాజీ డిజిపి రొడ్డం ప్రభాకర్ రావు, మఠం మేనేజర్ ఎస్‌కె.శ్రీనివాసరావు, కేసిఆర్ కుటుంబ సభ్యులు, ముఖ్యమంత్రి కార్యాలయ అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

---

సిపిఆర్ఒ టు సిఎం